# డాలర్...! డాలర్...!



సింహప్రసాద్

## కృతజ్ఞతాంజలి

ఈ నవలను అక్టోబర్ 1999

**చతుర** లో

ప్రచురించిన

ఆ పత్రిక సంపాదకులకు

కృతజ్ఞతాభివందనాలు

– రచయిత

# డాలర్...! డాలర్...!

## సింహ ప్రసాద్

**శ్రీశ్రీ ప్రచురణలు**

401, మయూరి ఎస్టేట్స్

ఎమ్.ఐ.జి -II - 650

కె.పి.హెచ్.బి. కాలనీ

**హైదరాబాద్-500029.**

ఫోన్ - 9849061668, 040 23157608

**Dollar...! Dollar...!**
By Simha Prasad

**© రచయిత**

e-mail : simhaprasad@yahoo.com

ముద్రణ :

**నవంబర్ 2010**

వెల : **రు. 80/-**

డి.టి.పి : **పద్మజ, భువనేశ్వరి**

కవర్‌డిజైన్ & ప్రింటర్స్ : **అనుస్వర క్రియేషన్స్**
సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్.
ఫోన్ : 9848549158

ప్రతులకు :

**అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలలో**

మరియు

**శ్రీశ్రీ ప్రచురణలు**
401, మయూరి ఎస్టేట్స్,
టెంపుల్ బస్టాండు దగ్గర, కె.పి.హెచ్.బి. కాలనీ,
**హైదరాబాద్ - 500 072.**
సెల్ - 98490 61668

# అంకితం



మా పెద్దమ్మ, పెదనాన్న

**శ్రీమతి చెలంకూరి పొన్నమ్మ**

**శ్రీ చెలంకూరి వెంకటరెడ్డి (వెంకన్న) గార్లకు**

**- గాంధీ**

# డాలర్...! డాలర్...!

ఆకాశంలోని ఎరుపురంగు మెల్లమెల్లగా పడమటికొండల వెనక్కి జారుతోంది.

ఆనందాశ్వాన్ని అధిరోహించి ఇంటికొచ్చాడు ముకుందం.

అతడికి చెప్పలేనంత సంబరంగా, గొప్ప పెన్నిధి లభ్యమైనట్టుగా వుంది.

యౌవనపు తొలిసంధ్యలో వున్నాడతడి కొడుకు.

చాలారోజులుగా కొడుక్కి తన కాంక్షల్నీ, స్వప్నాల్నీ విశదీకరించాలను కుంటున్నాడు కాని అక్షరీకరించడమెలాగో తెలీటంలేదు. బాబుకి అర్థమయ్యేట్లు ఎలా విప్పి చెప్పాలో, మరెలా ఆవిష్కరించాలో తోచక ఇన్నాళ్ళూ సతమతమవుతున్నాడు.

అలాటిదివాళ అనుకోకుండా నెరవేరింది. ఒక ఫ్రెండ్ వెంట పోస్టర్ల షాపుకి వెళ్ళాడు.

అక్కడి ఒక చిత్రం అతడ్ని చాగా ఆకర్షించింది.

తన ఆశలకి, ఆకాంక్షలకి రంగూ, రుచీ వాసనలిచ్చి రూపం ఏర్పడి జీవం పోసుకున్నట్టుగా వుంది.

దాన్ని కొని తెచ్చేశాడు.

"దొరబాబూ..."

ఇంట్లో అడుగు పెడుతూనే పిలిచాడు ముకుందం. అతడి గొంతులో చిత్రమైన ఆనందరాగాలు పలికాయి.

"ఏం డాడీ?"

"ఇలా రారా. నీ కోసం అపూర్వమైంది తెచ్చాను చూడు"

తన గదితోంచి ఉత్సాహంగా వచ్చాడు బాబు.

"మన బంగారుకొండ కోసం ఏం తెచ్చారండీ" అంటూ వచ్చిందతడి భార్య పార్వతి.

కొనితెచ్చిన రంగుల ఛాయాచిత్రాన్ని ముందుగదిలోని గోడకి అతికించసాగాడు ముకుందం.

"చార్టా!" నిరుత్సాహంగా అంది పార్వతి.

"అలా తీసిపారెయ్యకు మరి. అది కేవలం ఒక పోస్టరో, ఫొటోనో కాదు"

"మరి?"

"చెబుతానుండు. బాబూ నిశితంగా చూడరా"

తల్లీకొడుకులు ఆసక్తిగా చూశారు.

ఒక పెద్ద భవనం. పోర్టికోలో ఏసీ కారు మరోపక్క స్విమ్మింగ్ పూల్. బిల్డింగ్ చుట్టూ గార్డెన్. కాంపౌండ్ వాల్. గేటు పక్కన గూర్ఖా. పోస్టర్‌పైన "దిస్ హెవెన్ ఈజ్ యువర్స్" అని రాసివుంది.

"అబ్బ! ఎంత బావుందండీ. ఇలాటి భవంతుల్లో నివసించేవాళ్ళెంత అదృష్ట వంతులో కదా!" అంది పార్వతి.

"అలాంటి అదృష్టం మన బాబుకి పట్టాలన్నదే నా కోరిక, ధ్యేయం!"

ఆమె పొంగిపోతూ మెరుస్తోన్న కళ్ళతో కొడుకు వంక చూసింది.

బాబు నిర్లిప్తంగా చూస్తున్నాడు. అతడికి లోలోన ఉద్వేగం సెలవేస్తోంది.

"ఎలా వుందిరా?"

"బావుంది"

"గట్టిగా, ధీమాగా చెప్పరా. ఈ స్వర్గం నీదే అంటున్నాను. స్వంతం చేసుకోవాలన్పించట్లేదూ?"

బాబు మాట్లాడలేదు.

"ఇదెందుకు కొనితెచ్చానో, ముందు గదిలో ఎందుకు అతికించానో తెలుసా?"

తల అడ్డంగా ఊపాడు.

“నీ లక్ష్యాన్ని తెలియజెప్పడానికి. అనుక్షణం నీ గమ్యమేమిటో నీకు గుర్తు చెయ్యడానికి. ఒక్క ముక్కలో చెప్పాలంటే నీ పథనిర్దేశకర్త ఈ పోస్టర్. ఇవన్నీ నువ్వు సాధించాలి. గొప్పవాడివి కావాలి. తరగని సంపదలు నీ స్వంతం కావాలి. ఈ భూమ్మీద అరుదైన అదృష్టవంతుల్లో నువ్వొకడివి కావాలి!”

“మన బాబు అదృష్టజాతకుడండీ. తప్పకుండా గొప్పవాడవుతాడు”

“టెన్త్‌లో, ఇంటర్లో, ఎమ్సెట్‌లో ర్యాంకులు సాదించాలి. ఇంజినీరింగులో గోల్డ్‌మెడల్ సంపాదించాలి. అమెరికా వెళ్ళాలి. ఉన్నత విద్యనభ్యసించి అక్కడే గొప్ప ఉద్యోగం చేపట్టాలి. కోట్లకి పడగెత్తాలి. నీ వయస్సువాళ్ళ కెవరికీ సాధ్యం కానివన్నీ సాధించాలి. చెప్పరా బాబూ. ఇవన్నీ  సాధిస్తావు కదూ. నా స్వప్నాలని సత్యాలు చేస్తావు కదూ. చెప్పరా చెప్పు” ఉద్వేగంతో వూగిపోతూ అడిగాడు ముకుందం.

పార్వతి కలవరపడింది. “ఇప్పుడవన్నీ ఎందుకండీ”

“నువ్వుండు చెబుతా. బాబూ... చెప్పరా. నేతెచ్చిన ఇలాంటి స్వర్గాన్ని నీ స్వంతం చేసుకుంటానని చేతిలో చెయ్యి వెయ్యరా. అది సాధించడానికి రాత్రింబవళ్ళు కృషి చేస్తానని చెప్పరా. నిద్ర, సుఖం, సంతోషం, సెంటిమెంట్లు అన్నిటీ్న పక్కన పెడతానని చెప్పరా చెప్పు...”

ఆయోమయంగా చూశాడు బాబు.

కాంక్షతో కంపిస్తోన్న తండ్రిని చూస్తోంటే భయం వేసిందతనికి. రక్తంతోపాటే ఆందోళన శరీరంలోని అణువణువులోకీ పాకుతోంది. నోటమాట లేక సన్నగా కంపిస్తూ దిగులుగా, భయంగా తండ్రి వంక చూశాడు.

కానదేం పట్టించుకునే స్థితిలో లేడు ముకుందం.

“నా చేతిలో చెయ్యి వెయ్యి. నిన్ను అంతా అసూయపడేంత గొప్పవాడిగా తీర్చిదిద్దుతాను. అందనంత ఎత్తులకి తీసుకుపోతాను. నా ఆశలు, ఆశయాలు, తపనలు, కలలూ నీలో మూర్తీభవించాలి. వాటిని నెరవేర్చాల్సిందీ, సాధించాల్సిందీ నువ్వేరా. చెప్పరా...చెప్పు...”

తండ్రీ కొడుకుల వంక భయం భయంగా చూస్తూ ప్రతిమలా వుండిపోయింది పార్వతి. ఇదెక్కడికి దారితీస్తుందోనని గాబరాగా వుందామెకి.

ఒక నిశ్చయానికొచ్చినట్టు కదిలి తండ్రి చేతిలో చేయి వేశాడు బాబు.

ముకుందం ఆనందోద్వేగంతో ఊగిపోయాడు. ఉత్సాహంతో పొంగిపోయాడు. బాబు చేతులు పట్టుకుని కుదిపేసి భుజం చరిచి అభినందనలతో ముంచెత్తాడు.

"ఇకనుంచి ఒక్కక్షణం కూడా వృధా చెయ్యొద్దురా. అనుక్షణం చదువు! చదువు! చదువు! అంతే, చదువు తప్ప మరేం వద్దు. పూర్వం ఋషులు సర్వసుఖాలూ త్యజించి అడవుల కెళ్ళి తపస్సు చేసుకునేవారు. నువ్వూ అలాగే అన్నిటినీ వదులుకుని విద్యాతపస్సు చెయ్యాలిరా. నీ మోక్షం నేను నిర్దేశించిన లక్ష్యసాధనలో వుంది. అది నీకు దక్కేలా నేను చూస్తాను. వెళ్ళరా. నీ గదిలోకెళ్ళి చదువుకో. ఆల్ ది బెస్ట్ మైడియర్ బోయ్!"

మెల్లగా అడగులేస్తూ వెళ్ళిపోయాడు దొరబాబు.

మాటల్లో వర్ణించలేనంత ఆనందంగా వుంది ముకుందానికి. "ఆయాయ్ ఎగ్రేట్ గ్రేట్ ఫాదర్" అని పాడుతూ ఆనందతాండవ మాడాలని వుంది.

మరో లోకంలో తేలిపోతున్నట్టుగా నడుస్తూ ఇంటి ముందున్న మామిడిచెట్టు దగ్గరికెళ్ళాడు.

ఆ చెట్టు పచ్చగా, నిండుగా కొమ్మలు చాచి విస్తరించి కల్పవృక్షంలా వుంది. ఆప్యాయతలకీ, అనుబంధాలకీ సాక్షీభూతంగా వుంది.

దొరబాబుకి అక్షరాభ్యాసం చేసిన రోజునే అంటుమామిడి మొక్కని తెచ్చి ఇంటి ముందు పాతాడతడు. బాబు చదువులో ఒక్కొక్క మెట్టూ ఎక్కుతూ టెన్త్‌క్లాసులో కొచ్చాడు. చెట్టు ఎదిగి శాఖోపశాఖలుగా విస్తరించి ప్రతిఏటా మామిడి విరగకాస్తోంది. అదనపు ఆదాయాన్ని చేకూరుస్తోంది. ఆ చిన్న ఇంటికి చల్లదనాన్నీ పచ్చదనాన్నీ పంచుతోంది.

ఆ చెట్టులాగే బాబు విద్య కూడా విస్తరిస్తుందని చక్కని ఫలాలని లెక్కకు మిక్కిలిగా ఇస్తుందనీ అతడి ఆశ. ఆరాటం!

పడక్కుర్చీ తెచ్చివేసింది పార్వతి.

చెట్టుకింద కుర్చీలో కూర్చుని కలలు కనసాగాడు ముకుందం.

బాబు ఏం చేస్తున్నాడోనని అతడి గదిలోకి తొంగిచూసింది పార్వతి.

పుస్తకాలు ముందేసుకున్నాడన్న మాటేగాని చూపులు వాటిమీద లేవు. ఎటోచూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు. ఎంతో డల్‌గా నిరాశగా వున్నట్టనిపించింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2059**

* * *

**Read other books of Mr. Simha Prasad @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Simha+Prasad&id=733**